# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 20 నవంబర్ 2025 పేజీలు 8


నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్.. సౌత్ జోన్ చెన్నై..






గతంలో ఎన్‌జిటి ఆదేశాల మేరకు సర్వే నిర్వహించిన నాటి ఫైల్‌ఫోటో..

# అటవీ కబ్జాపై.. "ఎన్‌జిటి" కీలక ఆదేశాలు

## గాజులరామారం సర్వే నెం.19 ఫారెస్ట్ భూమిలో "ఆర్‌డిడి" సర్వేపై అసంతృప్తి..

## మళ్ళీ సర్వేచేసి సరిహద్దులు నిర్ధారించాలని "ఎన్‌జిటి" ఉత్తర్వులు..


మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,

పెన్ పవర్, నవంబర్ 19:

గాజులరామారం అటవీశాఖ భూభాగం కబ్జా వివాదంపై "ఎన్‌జిటి సౌత్ జోన్" చెన్నై కీలక ఆదేశాలు జారీచేసింది.. సర్వే నెం.19 మొత్తానికి మరోసారి సరిహద్దులు నిర్ధారించాలని, చెన్నై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ జోన్, "తెలంగాణ సర్వే విభాగం రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ అండ్ అటవీశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసింది.. 1957- 58 పహాణి, గ్రామ నక్షా ప్రకారం సర్వే నెం.19 మొత్తం ఎకరాలు 471 - 14 గుంటలు అటవీ భూమి ఉండగా..! సర్వే టీమ్ ఇటీవల ఇచ్చిన నివేదికలో ఎకరాలు 430- 00 గుంటలు మాత్రమే చూపించడంపై ఎన్‌జిటి అసంతృప్తి వ్యక్తం చేసింది.. దీంతో "ఒరిజినల్ అప్లికేషన్ నెంబర్ 17ఆప్ 2022 కేసులో సుమోటో కింద ఆర్‌డిడిని పార్టీని చేసిన ఎన్‌జిటి పలు అంశాలను సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది..



గాజులరామారం సర్వే నెం.19లో అటవీశాఖ భూమి..

- గాజులరామారం సర్వే నెం.19 ఫారెస్ట్‌భూమి "ఆర్‌డిడి" సర్వేపై ఎన్‌జిటి అసంతృప్తి..
- "ఆర్‌డిడి"ని సుమోటో కింద పార్టీ చేసిన.. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్‌జోన్ చెన్నై..
- పలు కీలక అంశాలను ప్రస్తావిస్తూ.. "ఫారెస్ట్- ఆర్‌డిడి" విడివిడిగా సర్వే నిర్వహించి..
- 2025 డిసెంబర్ 11 వరకు కౌంటర్ దాఖలు చేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశం..
- ఒరిజినల్ అప్లికేషన్ నెం.17 ఆఫ్ 2022 కేసులో సుమోటో కింద ఆర్‌డిడి పార్టీ..

# కోటి మహిళలకు.. కోటి ఇందిరమ్మ చీరలు..!

- సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభం..
- డిసెంబర్ 9 వరకు గ్రామాల్లో..! మార్చి 1 నుంచి పట్టణాల్లో చీరల పంపిణీ..!



-4 లో

# అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు..

## 94 సిలిండర్లు స్వాధీనం..! నిర్వాహకులపై క్రిమినల్ కేసులు..

- మేడ్చల్‌లో 2 అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు,94 సిలిండర్లు సీజ్..
- నిర్వాహకులపై నిత్యావసరాల చట్టం 1955 సెక్షన్ 6ఎ కేసు నమోదు..
- అదనంగా మేడ్చల్ పియస్‌లో క్రిమినల్ కేసులు నమోదు..
- డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార ప్రయోజనాలకు వాడితే కఠిన చర్యలు..
- అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్‌పై నిరంతర దాడులు ఉంటాయని అధికారులు స్పష్టం..

-3 లో



# అటవీ కబ్జాపై.. "ఎన్‌జిటి" కీలక ఆదేశాలు..

4. In this regard, it is submitted that as per the above DGPS survey done, the area in the custody of the Forest Department and under encroachments is as follows:

| Sl.No | Village | Sy.No. | Area included in the Forest Block | |
|---|---|---|---|---|
| | | | Hectares | Acres-Gts |
| 1 | Gajularamaram | 19 | 190.68 | 471-14 |
| 2 | Gajularamaram | 25 & 26 | 5.93 | 14-26 |
| | | | 196.61 | 486.00 |
| 3 | Area now in the custody of F.D. including area in which disputes cases filed in High C | 19, 25 & 26 | 181.30 | 447-04 |
| | Land encroached by others as confirme S&LR officials to be retrieved | | 8.11 | 20.02 |
| | Total area | | 189.05 | 467.06 |

5. The balance area to an extent of Ac 18-34 Gts., (486.00-467.06) is shortfall.

This is for kind information.

Yours faithfully,

Gowtly

District Collector

Medchal-Malkajgiri District

మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎన్‌జిటి కి గతంలో సమర్పించిన నివేదిక..

## ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఫారెస్ట్ భూమి..

గాజులరామారం సర్వే నెం.19 అటవీశాఖకి చెందిన భూమి, ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించినట్లు ఎన్‌జిటి గుర్తించింది.. ఈ కబ్జా వ్యవహారంలో ఇప్పటికే గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 అధికారులు 21 మందికి (2022 ఏప్రిల్ 7న) నోటీసులు జారీ చేసిందని, "ఆర్‌డిడి" (రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సర్వే విభాగంపై, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ జోన్ అసంతృప్తి వ్యక్తం చేసింది.. అటవీశాఖ కోరినట్లు "ట్రై-జంక్షన్" నుంచి "బై- జంక్షన్" వరకు మొత్తం సరిహద్దులు సర్వే చేయకపోవడమే అటవీ భూభాగం మధ్యలో కొంత అటవీభూమిని తప్పించారని స్పష్టతను ఇచ్చింది.. మరోవైపు సర్వే నివేదికలో ఖచ్చితమైన "జియో%-%కోఆర్డినేట్స్" కూడా సమర్పించకపోవడంపై, అందుకు బలం చేకూర్చే విధంగా ఉందని ఎన్‌జిటి పేర్కొంది.. మరోవైపు హైకోర్టులో సర్వే నెం.19, 20, 28 వంటి భూములపై పలు పిటిషన్లు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నట్లు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆర్డర్‌లో ప్రస్తావించింది..






- మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గజులరామారం గ్రామ శివారు సర్వే నెం.19 అటవి భూభాగం కబ్జా వివాదంపై ఎన్‌జిటి సంచలన ఆరోపణలు చేసింది.. లోప భూయిష్టమైన సర్వేగా, అక్రమ, ఆక్రమణలపై "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్‌జోన్" కీలక ఆదేశాలు జారీ చేసింది.. అటవీశాఖ నివేదిక ప్రకారం "1957%-%58 పహాణి, గ్రామ నక్షా" ప్రకారం సర్వే నెం.19 మొత్తం 471%-%14 ఎకరాలు అటవీభూమి ఉన్నట్లు ఫారెస్ట్ నివేదికలో ఉంది.. అయితే సర్వే టీమ్ (ఆర్‌డిడి) ఇటీవల సమర్పించిన నివేదికలో 430%-%00 ఎకరాలు మాత్రమే చూపించడం, ఫారెస్ట్ భూమి తగ్గడంపై ఎన్‌జిటి అసంతృప్తి వ్యక్తం చేసింది.. 146 మీటర్ల వెడల్పు, 900 మీటర్ల పొడవు ఉన్న ముఖ్య ప్రదేశాన్ని సర్వే టీమ్ ఉద్దేశపూర్వకంగానే వదిలేసినట్టు ఫారెస్ట్ శాఖ నివేదికలో ప్రస్తావించినట్టు ఎన్‌జిటి గుర్తు చేసింది.. "ట్రై జంక్షన్ నుండి బై జంక్షన్" వరకు 678 మీటర్లు మాత్రమే (ఆర్‌డిడి) చూపిస్తున్నారని. నిజానికి 900 మీటర్‌లు ఉండాల్సిందిగా పేర్కొంటూ, సంబంధిత తప్పుడు నివేదికను అటవీశాఖ ఆమోదించలేదు.. ఈ నేపథ్యంలోనే ఎన్‌జిటి జారీచేసిన కీలక ఆదేశాలతో ఇప్పుడు సమీకరణాలు మారబోతున్నట్టు స్పష్టమవుతుంది.. దీంతో "అటు అటవీశాఖ-ఇటు ఆర్‌డీడి" సర్వే విభాగం కూడా విడివిడిగా సర్వేలు నిర్వహించాలని ఎన్‌జిటి ఆదేశించడం, ఇద్దరూ కూడా సర్వే నివేదికలు, వేరువేరుగా కౌంటర్ ఫైల్ చేయాలని "ఎన్‌జిటి ఆర్డర్"లో స్పష్టంగా పేర్కొంది.. ఫారెస్ట్ భూమిని ఎవరు, ఎక్కడ, ఎంత భూమిని కబ్జాచేశారో వివరాలతో పాటు, కబ్జాదారుల వివరాలు, ఎంత కబ్జా చేశారనే వివరాలను స్పష్టమైన ఆధారాలతో నివేదిక సమర్పించాలని "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్" కీలక ఆదేశాలు జారీ చేసింది.. 2025 డిసెంబర్ 11 వరకు సంబంధిత నివేదిక సమర్పించాలని ఎన్‌జిటి ఆదేశించింది..

## "ఎన్‌జిటి"లో అదనపు రెస్పాండెంట్‌గా "ఆర్‌డిడి"..

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ జోన్ చెన్నై, తాజా ఆదేశాలలో పలు కీలక అంశాలను సూచించింది.. (1)..సర్వే విభాగం (సర్వే, సెటిల్‌మెంట్ %డ% ల్యాండ్ రికార్డ్స్ విభాగం) తప్పనిసరిగా పూర్తి సర్వే చేయాలి.. ట్రై-జంక్షన్ నుండి మొత్తం అటవీ బ్లాక్ సరిహద్దులను జియో%-%కోఆర్డినేట్స్‌తో నిర్ధారించాలి..(2)..ఇప్పటి వరకు సమర్పించిన తప్పుడు, అసంపూర్తి సర్వేను అంగీకరించలేమని " ఎన్‌జిటి " స్పష్టం చేసింది.. సర్వే నెం.19లో ఉన్న అటవీశాఖ భూమి మొత్తానికి సరిహద్దులు కొత్తగా గుర్తించాలి.. (3)..సర్వే పూర్తయ్యాక ఫారెస్ట్ శాఖ కూడా స్వతంత్ర నివేదిక సమర్పించాలి.

4. సర్వే విభాగం అధికారి (రీజినల్ డిప్యూటీ డైరెక్టర్)ని ట్రిబ్యునల్‌లో అదనపు రెస్పాండెంట్‌గా ఎన్‌జిటి చేర్చింది.. (5)..సర్వే నెం.15లో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు వెళ్లిన 0.37 గుంటలు, సర్వే నెం.19లో ప్రైవేట్ వారి అధీనంలో ఉన్న 0.36 గుంటల సమస్యనురెండు శాఖలు పరస్పరం పరిష్కరించుకోవాల్సిం దిగా ఎన్‌జిటి సూచించింది.. సర్వే నెం.19లో అసలు అటవీ భూభాగంపై కొన్నేళ్లుగా కొనసాగుతున్న, తప్పుడు సర్వేలు, అక్రమ ఆక్రమణలను సరిదిద్దడానికి మళ్లీ పూర్తిస్థాయి సర్వే చేయడం అనివార్యమని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్పష్టం చేసింది.

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

Office of the Deputy City Planner,
Circle No.26, Kukatpally Zone,
Gajularamaram, Hyd.

NOTICE UNDER SECTION.452(1) & 461(1) OF THE HMC ACT

Notice No. 09UC/TPS/C26/GHMC/2022 Dt.30. 06.2022

Sub: GHMC – T.P.Section – Circle No.26 –unauthorized construction in Plot No. Sy No. 19, Gajularamaram village –Notice under Section.452(1)/ & 461(1) of the HMC Act – Issued – Regarding.

Ref: 1. This office permit No. ________.
2. NGT Case. No: 17/2022

* * * * * *

With reference to the above cited, it has come to the notice of the undersigned that you have made following unauthorised construction on Forest Land/ Nala Land of , Sy No. 19, Gajularamaram, made there under as given below:

Details of the unauthorized constructions.

You have unauthorizedly constructed shed.

The aforesaid constructions are made in Forest Land / Nala Land .Therefore, you are hereby directed to show sufficient cause by a statement in writing or by an agent duly authorized by you in this behalf why the above unauthorized construction shall not be removed, or pull down. Further you hereby directed to stop the work forthwith. Please appear before the Deputy City Planner on 7.7.2022 at10.30 or submit a reply within (7) days from the date of receipt of this notice failing which further action will be taken to/ remove, alter or pull down unauthorized construction and expenses thereof wil. be recovered from you / further action will be taken as per Section.596 / Section.461 (4) / Section.461-A of HMC Act.

Deputy City Planner,
Gajularamaram Circle-26, GHMC.

To
Sri /Smt K.Lingam,
Sy.No 19 Lalsabguda
Gajularamaram.

9491134564

GOVERNMENT OF TELANGANA

20 MAR 2023

From
Sri G.V.Maheshwar Rao, B.Tech.
Regional Deputy Director,
Survey & Land Records,
Hyderabad.

To
The Collector & District Magistrate,
Medchal-Malkajgiri District.

Sir,

Rc.No.A5-156-2021, Dated:18.03.2023.

Sub: S&LR Dept. - Medchal-Malkajgiri District - Hon'ble NGT, Chennai OA No.17 of 2022 filed by premandla Kiran Kumar, Gajularamaram (V) Shapurnagar, Jeedimetla, Quthubullapur (M) - Order dated:11.02.2022- discrepancy noticed - proposals submitted to conduct joint survey by RDD, S&LR, Hyderabad & DFO Medchal-Malkajgiri - joint inspection conducted - report submitted - Regarding.

Ref: 1. Rc.No.LP/631/2022, dated:06.12.2022 of the Collector & District Magistrate, Medchal-Malkajgiri District.
2. Rc.No.32/2022/D, Dt:28.12.2022 of the District Forest Officer, Medchal Malkajgiri District.
3. This office even letter dated:21.01.2023 & 20.02.2023.
4. Notice Rc.No.A2/356/2020, dated: & 23.12.2023, AD/IOS, S&LR Medchal Malkajgiri District.

&&&


I invite kind attention to the subject above cited and submit as per proposals submitted vide reference 1st cited to conduct joint survey along with District Forest Officer Medchal Malkajgiri to finalize the total area of Forest land and the area of the encroachment that took place in Sy.No.19 of Gajularamaram village. It is to submit accordingly this office while fixing the date of survey on 27.01.2023 & 28.01.2023 directed the Inspector of Survey, (S&LR) Medchal Malkajgiri District vide reference 3rd cited to issue notices. Wherein the notices for survey were issued vide reference 4th cited.


It is to submit that as per scheduled the joint survey was conducted wherein by utilizing DGPS machine ( electronic survey instrument compactable with computer) data was collected. The ground collected DGPS data was analyzed with reference to the village map and subsequently to relay the data on field by fixing joint inspection date on 02.03.2023, 03.03.2023 survey notices to all the concerned were issued vide reference 4th cited read with reference 3rd cited. Accordingly as per schedule the survey work was carried out on 04.03.2023 also and completed demarcation duly by fixing the boundaries of Sy.No.19 of Gajularamaram village and noting encroachment details in Sy.No.19 and other surrounding survey numbers & vice versa. Accordingly a self explanatory location sketch is enclosed for kind perusal and necessary action.

Yours faithfully

Regional Deputy Director
Survey and Land Records
Hyderabad

Copy to the District Forest Officer, Medchal Malkajgiri for information and necessary action.



# జగద్గిరిగుట్ట చౌరస్తాలో.. ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..

## ఘనంగా నివాళులు అర్పించిన టిపిసిసి రాష్ట్ర నాయకుడు సాయికుమార్..




జగద్గిరిగుట్ట చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 19:** దివంగత భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు జగద్గిరిగుట్ట చౌరస్తాలో, ఘనంగా నిర్వహించారు.. టీపీసీసీ రాష్ట్ర నాయకుడు సాయికుమార్ పంతుల ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక%-%సామాజిక నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.. తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ మాజీ ప్రధాన కార్యదర్శి, టీపీసీసీ రాష్ట్ర నాయకుడు పంతుల సాయికుమార్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీని భారత దేశపు ఐరన్ లేడీగా కొనియాడుతూ, దేశ సమగ్రత, పేదల సంక్షేమం, మహిళా సాధికారత కోసం ఆమె చేపట్టిన చారిత్రాత్మక నిర్ణయాలను స్మరించుకున్నారు. ఆధునిక భారత అభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు..ఈ కార్యక్రమంలో లింగయ్య, బోడా అశోక్ (ఎస్‌సి సెల్), ముకయ్య, రాజు, మల్లేష్, యాదగిరి, పరశురాం, రమేష్, రవి, శ్రీహరి, యూసుఫ్, సచిన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు..

## 94 సిలిండర్లు స్వాధీనం..! నిర్వాహకులపై క్రిమినల్ కేసులు..

- మేడ్చల్‌లో 2 అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు,94 సిలిండర్లు సీజ్..
- నిర్వాహకులపై నిత్యావసరాల చట్టం 1955 సెక్షన్ 6ఎ కేసు నమోదు..
- అదనంగా మేడ్చల్ పియస్‌లో క్రిమినల్ కేసులు నమోదు..
- డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార ప్రయోజనాలకు వాడితే కఠిన చర్యలు..
- అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్‌పై నిరంతర దాడులు ఉంటాయని అధికారులు స్పష్టం..



ప్రెస్‌మీట్‌లో అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ నిర్వహకులను..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 19:** మేడ్చల్ మండల కేంద్రంలో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై జిల్లా పౌరసరఫరాల అధికారులు, మేడ్చల్ పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు.. రెండు సెంటర్‌లో దాడులు నిర్వహించి వివిధ కంపెనీలకు చెందిన మొత్తం 94 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.. అక్రమంగా రీఫిల్లింగ్ చేసిన నిర్వాహకులపై నిత్యావసరాల చట్టం, 1955 సెక్షన్ 6ఎ కింద కేసులు నమోదుతో పాటు క్రిమినల్ కేసులు కూడా మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు.. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాల కోసం ఉపయోగిస్తే, ఇదే కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ రీఫిల్లింగ్‌కు సంబంధించి నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని హెచ్చరించారు..

### మొట్టమొదటి మహిళా ప్రధానినిగా

# దేశానికి ఎనలేని సేవలు

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి: పెన్ పవర్:**పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే విజయరామణారావు ఆమె చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగానిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ భారత దేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నగర జీవనశైలితో ఫెర్టిలిటీ సమస్యలు

**హైదరాబాద్: హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో అధునాతన జీవనశైలి. వేగంగా మారుతున్న ట్రెండ్స్ కారణంగా.. ఫెర్టిలిటీ సమస్యలు అధికమవుతున్నాయని బిర్లా ఫెర్టిలిటీ– ఐవీఎఫ్ సెంటర్ సీఈఓ అభిషేక్ అగర్వాల్ అన్నారు. ఓవైపు కెరీర్లో ఒత్తిడి, మరోవైపు లేట్ మ్యారేజెస్ వంటివి దీనికి ప్రధాన కారణాలని తెలిపారు. బంజారాహిల్స్లో సేవలందిస్తున్న బిర్లా ఫెర్టిలిటీ ఐవీఎఫ్ సెంటర్ గచ్చిబౌలి వేదిక రెండో కేంద్రాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 30 నగరాల్లో 51 సెంటర్లతో సేవలు అందిస్తున్నామని, వారసత్వ వైభవానికి ప్రత్యేకంగా నిలిచే హైదరాబాద్లో బిర్లా మందిర్, బిర్లా ప్లానిటోరియం వంటి ప్రజాదరణ పొందిన వేదికలతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ స్థాయి ల్యాబ్ టెక్నాలజీ, క్లిని కల్ ప్రోటోకాల్స్ తో ప్రతి దశలో రోగికి స్పష్టమైన సమాచారం ఇవ్వడం తమ కేంద్రం ప్రత్యేకతని వివరించారు. భవిష్యత్ ప్రణాళికల దృష్ట్యా నగరంలో మిగతా వారితో పోల్చితే తక్కువ ధరలకే ఈ సేవలు అందిస్తున్నా మని, పారదర్శకమైన సేవలు అందించనున్నామని అన్నారు. ఐటీ ఉద్యో గులు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ఎగ్ ఫ్రీజింగ్, ఫెర్టిలిటీ అసెస్మెం ట్స్లు ఆసక్తి పెరుగుతోందనీ.. ఈ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నగరంలోని జంటల్లో భయం, సందేహం ఎక్కువని, అందుకే మొదటి కన్సల్టేషన్ నుంచే అవగాహన కల్పించడం తమ లక్ష్యమని బంజారాహిల్స్ సెంటర్ హెడ్ డా. ఝాన్సిరాణి వివరించారు.

# కోటి మహిళలకు.. కోటి ఇందిరమ్మ చీరలు..!

- సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభం..
- డిసెంబర్ 9 వరకు గ్రామాల్లో..! మార్చి 1 నుంచి పట్టణాల్లో చీరల పంపిణీ..!




మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి..



ఇందిరమ్మ చీరలు పంపిణీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 19:**దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు.. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించి, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో పంపిణీ జరగాలని ఆయన సూచించారు.. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్కూల్ యూనిఫామ్‌ల కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించడం, ఇందిరమ్మ క్యాంటిన్‌లు, శిల్పారామంలో మహిళా శక్తి బజార్ ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు.. మహిళల చేతివృత్తులను, ఇతర ఉత్పత్తులను జాతీయ%–%అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు అమెజాన్‌తో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.. బుధవారం నుంచి గ్రామాల్లో డిసెంబర్ 9 వరకు..! పట్టణాల్లో మార్చి 1 నుంచి 8 వరకు చీరల పంపిణీ జరుగుతుందని సీఎం వెల్లడించారు.. ప్రతి మహిళకు చీరలు అందేలా కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌లనుఆదేశించారు..



ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, మహిళాశక్తి సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## ఇందిరా గాంధీ విగ్రహాన్ని అవిష్కరించిన ఎంపి అనిల్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని రాంగోపాల్ పేట్ డివిజన్ నల్లగుట్టఇందిరానగర్ లో ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ నూతన విగ్రహనని ఎంపీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ప్రధానిగా చేసిన సేవలను ఎప్పుడూమరచిపోలేమని తెలిపారు. ప్రతి పేదవాడు, మధ్యతరగతి వారు మంచిగా ఉండడానికి ఆ రోజున వారు తీసుకున్న విధానాలు, బ్యాంకులను జాతీయం చేయడం, రోటీ కపడా లాంటి పథకాలను ప్రవేశపెట్టడమేననిపేర్కొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**పెండింగ్ లో ఉన్న6000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనీ ఎల్బీనగర్ లోని హస్తినాపురం చౌరస్తాలో విద్యార్థులతో బీసీ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య నిరసనకు దిగారు. .తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదని స్కాలర్షిప్లు ఇవ్వలేదన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ అడిగినందుకు రేవంత్ రెడ్డి కాలేజీ యజమాన్యాలను ఫీజు డొనేషన్లు ఎలా తీసుకుంటారు అంటూ బ్లాక్మెయిల్ చేస్తున్నాడని బ్లాక్మెయిల్ చేయడం మానుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై చిత్తశుద్ధి లేకుండా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానని హామీ ఇచ్చి బీహార్ ఎన్నికలు అయిపోయింతవరకు రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా కల్పిస్తామని మాట చెప్పి ఎన్నికల ముగిసిన వెంటనే పార్టీ పరంగా ఇస్తామంటూ మోసం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని ఎండగట్టి ప్రజల్లోకి మోసాలను తీసుకెళ్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు పోవాలని స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా అత్యవసరం ఏముందంటూ ప్రశ్నించారు ఆర్ కృష్ణయ్య..

# దొంగతనం కేసులో..! 9 నెలల జైలు శిక్ష..!

## నేరాలకు పాల్పడితే తప్పించుకోలేరని కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరిక..

- బిక్నూర్ పోలీసులను అభినందించిన ఎస్పీ రాజేష్ చంద్ర..
- బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధి బిక్నూర్‌లో ఏడాది క్రితం ఓ ఇంట్లో దొంగతనం..
- 2024లో తాళం పగలగొట్టి, బీరువాలో ఉన్న 3 తు. బంగారం, 15 తు. వెండి దొంగతనం..
- సీసీటివి ఫుటేజ్, సైంటిఫిక్ ఆధారాలతో కేసును ఛేదించిన బిక్నూర్ పోలీసులు..
- సరిగ్గా ఏడాది తిరగక ముందే స్పష్టమైన ఆధారాలతో చార్జిషీట్ దాఖలు..
- నిందితుడు బైరవగారి హరీష్ కుమార్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేసిన పోలీసులు..
- నిందితుడు వేరే జిల్లాలోనూ దొంగతనం కేసులో జైల్లో ఉన్నట్టు పోలీసులు వెల్లడి..



నిందితుడు బైరవగారి హరీష్ కుమార్..ఫైల్‌ఫోటో..

**కామారెడ్డి జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 19:** భిక్నూర్‌లో జరిగిన ఇంటి దొంగతనం కేసులో నిందితుడైన బైరవగారి హరీష్ కుమార్ కు స్పెషల్ మొబైల్ కోర్టు 9 నెలల జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా విధించింది.. కేసును ఛేదించిన బిక్నూర్ పోలీసులను కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు..అప్పటి భిక్నూర్ ఎస్సై యెస్. సాయికుమార్ ప్రస్తుత ఎస్సై డి. ఆంజనేయులు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్: ఏఎస్సై జె. రామేశ్వర్ రెడ్డి, సీడీవో: యస్. రాజశేఖర్ ఈ కేసును సమర్థవంతంగా విచారించి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసినందుకు ఎస్పీ రాజేష్ చంద్ర వీరిని ప్రత్యేకంగా అభినందించారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్యాదు దారుడు నిర్మల్ జిల్లా లక్ష్మాంచంద గ్రామ నివాసి, బీర్కుల సుధీర్ కుమార్, తండ్రి: నర్సయ్య, ప్రస్తుత నివాసం వీడ విహార్ వెంచర్, భిక్నూర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో ఉంటూ, ఆగష్టు 2023 నుండి సిఎస్ఐ చర్చ్ ఫాదర్‌గా భిక్నూర్ పనిచేస్తున్నాడు.. 2024 అక్టోబర్ 10న ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి అతని స్వంత గ్రామానికి వెళ్లి, మరుసటి రోజు 11.10.2024న తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి, బీరువా తెరచి అందులో ఉన్న 3 తులాల బంగారం, మరియు 15 తులాల వెండిని దొంగతనం చేసినట్లు గుర్తించారు.. ఈ విషయమై 11.10.2024 నాడు భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయగా,పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.. విచారణలో భాగంగా కాలనీ వాసులను విచారించినప్పటికీ ఎలాంటి ఆధారాలు లభించలేదు. అనంతరం పరిసర ప్రాంతంలోని సీసీ కెమెరా ఫుటేజీలను, సైంటిఫిక్ ఆధారాలను పరిశీలించగా నిందితుడు బైరవగారి హరీష్ కుమార్‌గా గుర్తించారు..నిందితుడు దొంగతనం కేసులోనే వేరే జిల్లాలో జైల్లో నిందితుడుగా ఉన్నట్టు తెలుసింది.. అతనిపై నిర్ధిష్టమైన ఆధారాలతో నిందితుడు బైరవగారి హరీష్ కుమార్‌పై చార్జిషీట్ దాఖలు చేశారు.. ఓవైపు స్పష్టమైన ఆధారాలు.. మరోవైపు నిందితుడు నేరాన్ని ఒప్పుకోవడంతో కేసు రుజువైంది.. దీంతో కామారెడ్డి స్పెషల్ మొబైల్ కోర్ట్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి.ధీక్ష నిందితునికి 9 నెలల జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది..

**నేరం చేసిన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరని,నిందితునికి శిక్ష పడేలా కృషి, త్వరితగతిన కేసును ఛేదించిన తీరుపై బిక్నూర్ పోలీసులను కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు..**

**పోలీస్ తరఫున వాదనలు వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి ఎం. రజని, ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి భిక్నూర్ ఎస్‌హెచ్‌వో ఎస్.సాయిా కుమార్, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ డి.ఆంజనేయులు, కేసులో పలువురు పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు..**

## కోఠి ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిండు గర్భిణీ మిస్సింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా మంచాల మండలం , కాగజ్ ఘాట్ విలేజ్ నుండి భర్త శివకుమార్, తల్లి పారేష తో కలిసి గర్భిణీ స్వప్న (25) మంగళవారం డెలివరీ కోసం కోఠి ప్రసూతి హాస్పిటల్ కు వచ్చింది. తరువాత ఆమె ఆసుపత్రి నుండి బయటకు వెళ్లిపోయింది. 24 గంటల్లో డెలివరీ ఉండగా కనిపించకండ వెళ్ళిపోవడంతో కుటుంబ సభ్యులు అందోళనలో పడ్డారు. సుల్తాన్ బజార్ పోలీసులు భర్త శివకుమార్ ఫిర్యాదు తో కేసు నమోదు చేసి , దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ 108 వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు బుధవారం హుజురాబాద్ పట్టణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ ఆదేశాల మేరకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత ఆధ్వర్యంలో ఇందిరానగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, బ్లాక్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, మైనార్టీ నాయకులు అప్సర్, సీనియర్ నాయకులు రామ్ శంకర్ గౌడ్, నర్సింగ్, కిరణ్ రెడ్డి,సునీత, కరీమా, రియాజ్, మధుకర్, రిబ్క, విల్సన్, రఘుపతి, తిరుమల,రాధ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లాంలో అలా లేదు: ఒవైసీ



**హైదరాబాద్ పెన్ పవర్::**ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబు దాడిని సమర్థిస్తున్న వీడియో వైరల్ అయ్యింది. దీనిపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపం. ఇలాంటి చర్యలు దేశ చట్టాలకు కూడా పూర్తి విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది ముమ్మాటికే ఉగ్రవాదమే' అని ఒవైసీ పేర్కొన్నారు.

# అమాయక నక్సలైట్ల చావులకు అర్బన్ నక్సల్స్ కారకులు

**హైదరాబాద్ పెన్ పవర్:**

అమాయకపు నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే.. అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షులు, సోషల్మీడియా కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. దళిత, గిరిజన, ఆదివాసీ అమాయకులను రెచ్చగొట్టి నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లే వారి చావులకు కూడా బాధ్యత వహించాలని అన్నారు. నక్సలైట్ల త్యాగాలపై అర్బన్ నక్సలైట్లు ఆస్తులు కూడగట్టుకుని ప్రభుత్వ నామినేటెడ్, కమిషన్ పదవుల్లో కొనసాగుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే తమ సిద్ధాంతమని పదేపదే చెప్పుకునే అర్బన్ నక్సలైట్లు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు పదవుల్లో కొనసాగుతున్నారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా లేకున్నా మావోయిజానికి బీజేపీకి వ్యతిరేకమని అన్నారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యమని స్పష్టం




చేశారు. అర్బన్ నక్సల్స్ చనిపోయిన కుటుంబాలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అర్బన్ నక్సల్స్ మాటలు నమ్మి మావోయిస్టులు మోసపోవద్దని, లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సాయం అందిస్తాయని, సంతోషంగా జీవించవచ్చని అన్నారు. అమిత్ షా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని, డెడ్ లైన్ కు ముందుగా నక్సలిజాన్ని అంతమొందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2500 , వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి మరిస్తే అర్బన్ నక్సల్స్ ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి చేర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

**హైదరాబాద్ పెన్ పవర్:**పేదల అభ్యుదయం, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యం లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కోసి నేతలకు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. దేశసేవకై తన జీవితాన్నే అంకితం చేసిన ఉక్కు మహిళ దేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ అని అన్నారు. ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్స వాన్ని నిర్వహించుకుంటున్నా మని ఎమ్మెల్యే తెలిపారు. నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరాగాంధీ పథకాలు ఆదర్శమన్నారు. గత ప్రభుత్వ పాలనలో గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగు అయిందని, కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత గృహ విద్యుత్ అందించి అండగా నిలిచిందన్నారు. ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**58వ జాతీయ గ్రంథం వారోత్సవాలు సందర్భంగా కౌతాళం గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. వారోత్సవాలలో మహిళ దినోత్సవం భాగంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా 14 తేదీ నుంచి 20 తేది వరకు వారోత్సవాలు జరుపుకుంటున్నామని గ్రంథాలయ అధికారిని మధులిన తెలిపారు. ఈ వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం బాలల దినోత్సవం అట పోటీలు. చిన్నారి సంగీత పోటీలు శనివారం మాదకద్రవ్యాలు పుస్తక పటం గురించి అవగాహన పిల్లలకు కల్పించామని ఆదివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల వ్యాసం మరియు వారి అడుగుజాడల్లో నడవాలని వారిని స్మరించడం అవగాహనా సోమవారం స్వతంత్ర సమరయోధుల వారి ప్రసంగం మరియు వారి గురించి వ్యాస రచనలు నిర్వహించమని మంగళవారం స్వాతంత్ర సమరయోధుల చిత్రలేఖనం వ్యాస రచనలు మరియు క్విజ్ క్రీడా పోటీలు బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ సాధికారత చర్యలపై అవగాహన కల్పించామని తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలకు.. నవంబర్ 25 కల్లా నోటిఫికేషన్!




**హైదరాబాద్ పెన్ పవర్:**రిజర్వేషన్లపై 2 రోజుల్లోగా డెడికేటెడ్-కమిషన్ నుంచి ప్రభుత్వానికి నివేదిక.పార్టీ పరంగా బీసీలకు 42% కోటా ఇచ్చేందుకు ఇప్పటికే కేబినెట్ నిర్ణయం. రాష్ట్ర కేబినెట్ నిర్ణయంతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకున్నది. సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు రెండు రోజుల్లోగా డెడికేటెడ్ కమిషన్ 50 శాతంలోపు రిజర్వేషన్లతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నది. ఈ రిపోర్ట్ ప్రభుత్వానికి అందిన వెంటనే..పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపి రిజర్వేషన్లను ఫైనల్ చేసి పబ్లిష్ చేస్తుంది. ఆ తర్వాత ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల గెజిట్ జాబితా ఇచ్చి, ఈ నెల 25వ తేదీ కల్లా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితా ఉండేలా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ మేరకే రిజర్వేషన్లు ఖరారు చేసి పంపిస్తామని ఎన్నికల సంఘానికి ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన టైంలోనే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు లాంటివన్నీ సిద్ధంగా ఉన్నాయి. మరోసారి వీటిపై రివ్యూ చేసుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుకు వెళ్లనున్నది.

**3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు:**

మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేలా సర్కారు ప్లాన్ చేస్తున్నది. దీంతో ఒక్కో విడత పోలింగ్‌కు ఐదు రోజులలోపే గ్యాప్ ఉండనున్నది. ఈ లెక్కన డిసెంబర్ రెండో వారంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ముగించనున్నట్లు తెలుస్తున్నది. డెడికేటెడ్ కమిషన్ పంచాయతీ ఎన్నికల కోసం గతంలోనే రెండు విధాలుగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఇందులో ఒకటి బీసీలకు 42 శాతం ఉండగా.. ఇంకో దాంట్లో అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం లోపు ఉండేలా రెడీ చేసింది. అయితే ఇప్పటికే సిద్ధంగా ఉన్న 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితాను మరోసారి పరిశీలించి ప్రభుత్వానికి నివేదించనున్నది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తుపై జరగవు. ఆయా అభ్యర్థులకు పార్టీలు మద్దతు మాత్రమే ఇస్తాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసే స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది. మిగతా పార్టీలపై ప్రభావం:బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ పరంగా తీసుకున్న నిర్ణయం మిగతా పార్టీలన్నింటిపై ప్రభావం చూపనున్నది. అనివార్యంగా ఇతర రాజకీయ పార్టీలు కూడా అదే మార్గాన్ని అనుసరించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీలో బీసీలకు రిజర్వేషన్ల సందర్భంగా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. ఇప్పుడు ఆ రకంగా అమలు చేయపోతే .. ఆ పార్టీలకు బీసీలు దూరమయ్యే అవకాశం ఉంటుంది. బీసీలకు స్థానిక సంస్థల్లో చట్ట ప్రకారం ఇప్పటికే 22-23 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. దీనిని చట్టపరంగా 42 శాతంకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు హైకోర్టు స్టే ఇచ్చింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు ప్రకారం నడుచుకోవాలని సూచన చేసింది. ఈ క్రమంలో వచ్చే మార్చిలోగా పంచాయతీల్లో పాలక వర్గాలు కొలువుదీరకపోతే ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన దాదాపు రూ.3 వేల కోట్లు ల్యాప్స్ కానున్నాయి. ఫలితంగా పంచాయతీ ఎన్నికల్లో 50 శాతంలోపే రిజర్వేషన్లతో ఎన్నికలకు ప్రభుత్వం వెళ్తున్నది.

# హైదరాబాద్కు చెందిన ఉగ్రవాది అహ్మద్ను గుజరాత్ జైల్లో చితకబాదిన తోటి ఖైదీలు



**హైదరాబాద్ పెన్ పవర్:**గుజరాత్‌లోని సబర్మతి జైలు నుంచి కీలక వార్తలు వెలువడ్డాయి. రిసిన్ పాయిజన్తో ప్రజలను హత్య చేయడానికి కుట్ర పన్నిన హైదరాబాద్కు చెందిన ఉగ్రవాది అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ను తోటి ఖైదీలు చితకబాదారు. జైలు శిక్ష అనుభవిస్తున్న ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ ప్రావిన్స్ %ూఖూ%, తో సంబంధం ఉన్న ఉగ్రవాది డాక్టర్ అహ్మద్పై జైలు లోపల దాడి జరిగింది. హై సెక్యూరిటీ సెల్లో బంధించినప్పటికీ ఇతర ఖైదీలు అకస్మాత్తుగా అతనిపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. దాడి సమయంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని, అతడి ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని వర్గాలు తెలిపాయి. సెల్ వెలుపల ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే లోపలికి వెళ్లి డాక్టర్ అహ్మద్ను ఖైదీల బారి నుంచి రక్షించింది. ఈ ఘటన గురించి సమాచారం అందిన వెంటనే గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ ఏ టిఎస్, చెందిన ఓ బృందం సబర్మతి జైలుకు చేరుకుని, దాడి ఎందుకు జరిగిందని దర్యాప్తు ప్రారంభించింది. ఖైదీలు ఎందుకు ఆకస్మిక దాడికి పాల్పడ్డారో ఇంకా స్పష్టంగా తెలియలేదు.

డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ ఎవరు?

నవంబర్ 8న, గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ ముగ్గురు ఉగ్రవాదులను అరెస్ట్ చేసింది. వీరిలో హైదరాబాద్కు చెందిన డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ అనే వ్యక్తి కూడా ఉన్నాడు. ఇతడు ఐసిస్కు చెందిన ఓ ప్రాంతీయ విభాగం,ఇస్లామిక్ స్టేట్ ఖోరాసన్ ప్రావిన్స్ ఐఎస్కేపీ.కు చెందిన ఉగ్రవాది అబూ ఖాదీమ్తో టచ్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. చైనాలో ఎంబీబీఎస్ చదవిని మొహియుద్దీన్ ఆముదం గింజల నుంచి ప్రమాదకరమైన రైసిన్ అనే విషాన్ని తయారు చేయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు ఏటీఎస్ అధికారులు తెలిపిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అహ్మదాబాద్ ఏటీఎస్ వీరిని విచారిస్తోంది. ఈక్రమంలో విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. మొహియుద్దీన్..ఐఎస్కేపీకి చెందిన ఉగ్రవాది అబూ ఖాదీమ్ ఆదేశాల మేరకు పని చేస్తుండేవాడని విచారణలో వెల్లడైంది. సదరు ఉగ్రవాది, పాక్-ఆఫ్ఘాన్ సరిహద్దుల్లో ఉండి ఈ మాడ్యూల్ను నడిపిస్తున్నాడని,అతడే మొహియుద్దీన్కు అవసరమైన సమాచారం కూడా అందించేవాడని తెలిసింది.

# తిప్పిరి తిరుపతిని కోర్టులో ప్రవేశపెట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపిలో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ తె కోరుట్ల ఉలిక్కిపడింది. ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ఉన్నాడనే ప్రచారంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పోలీసుల అదుపులో ఉన్న తిరుపతిని కోర్టులో హాజరు పర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 40 ఏళ్ళ క్రితం అజ్ఞాతంలోకి తిరుపతి అలియాస్ దేవ్ జీ వెళ్లాడు. అయన తిప్పిరి వెంకట నర్సయ్య, గంగుబాయిల కుమారుడు. నలుగురు సంతానంలో రెండవ సంతానం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ. దేవ్ జీ భార్య సృజన ఆమె దళంలోనే పనిచేసే కరోనా టైం లో ఎన్కౌంటర్ చనిపోయింది. పోలీసుల అదుపులో ఉన్న తిరుపతిని కోర్టులో హాజరు పర్చాలని తిరుపతి సోదరుడు విజ్ఞప్తి చేసాడు. .

## దేశానికి రోల్ మోడల్ తెలంగాణ: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్ పెన్ పవర్:**డిజిటల్ పాలనలో దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ ను నిలబెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెటా-మీసేవ భాగస్వామ్యంతో రూపొందించిన మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్ ప్లాట్‌ఫామ్‌ను ఆయన బంజారాహిల్స్ తాజ్ కృష్ణాలో ప్రారంభించారు.

గవర్నెన్స్ అనేది ప్రజలను దూరంగా ఉంచే రాచరిక ధోరణి కాదని, ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేస్తూ ప్రతి సేవను వారి గృహాల ముందువరకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ దిశ శ్రీధర్ బాబు అన్నారు. గత బీఆర్ఎస్ పాలన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నడిచిందని, ప్రజల భాగస్వామ్యంతో టెక్నాలజీ ఆధారిత గుడ్ గవర్నెన్స్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు.

టెక్నాలజీని కేవలం సాఫ్ట్‌వే ర్‌గా కాకుండా సమానత్వ సాధనంగా చూస్తున్నామని, రాష్ట్రంలోని చివరి వ్యక్తి వరకూ టెక్నాలజీ ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏటా 10 లక్షల మంది యువతకు ఏఐ శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు.

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో తెలంగాణ ఇప్పటికే బెంచ్‌మార్క్‌గా నిలిచిందని మంత్రి వివరించారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారంగా తెలంగాణ డిజిటల్ ఎక్స్‌ఛేంజ్, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేసిన ప్రత్యేకత తెలంగాణదేనని అన్నారు. 38 శాఖలకు చెందిన 580కు పైగా పౌర సేవలను వాట్సాప్‌లో ఫింగర్‌టిప్స్‌పై అందుబాటులోకి తేవడంతో ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ మోడల్‌ను అనుసరిస్తున్నాయని అన్నారు.

జెన్ ఏఐ, మొబైల్ ఫస్ట్ అప్రోచ్‌తో పౌర సేవల డెలివరీలో తెలంగాణ కొత్త ప్రమాణాలకు నాంది పలికిందని మంత్రి తెలిపారు. త్వరలోనే తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా మీ సేవలను అందుబాటులోకి తేవడంతో పాటు, టైప్ చేయకుండా వాయిస్ కమాండ్‌తో సేవలు పొందే అవకాశం కూడా కల్పించనున్నట్లు చెప్పారు.

# జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయి..

**జయశంకర్: పెన్ పవర్:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలని వరంగల్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడీవోసి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశా) సమావేశంలో దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా విద్యా హబ్ గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైద్య సేవలపై సమీక్షించిన చైర్మన్ 45 శాతం ఆపరేషన్లు, 55 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. కు.ని. ఆపరేషన్లు అవగహన కల్పించాలని సూచించారు. ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. డయాలసిస్ సేవలు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులోకి తేవాలని సూచించారు.ఇచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని, జాప్యం వల్ల నిధులు వాపసు వెళ్లే అవకాశం ఉందని, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్థల సమస్య ఉందని తెలుపగా ఎందుకు జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం బాగా అభివృద్ధి కావాలని పథకాలు ఇస్తున్నామని పర్యవేక్షణ లోపం వల్ల జాప్యం జరుగుతోందని అన్నారు. చిన్నారులకు ఆటిజం ఆరోగ్య సమస్యల పరీక్షలు నిర్వహించేలా అంగన్ వాడి సిబ్బందికి అవగహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 431 పాఠశాలలున్నాయని, 14208 విద్యార్థులున్నారని తెలిపారు. పిఎంశ్రీ 8 పాఠశాలలు ఉన్నాయని, నూతనంగా ఒక పాఠశాలకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.నోట్స్ లో పిఎంశ్రీ వివరాలు పెట్టాలని తెలిపారు. 12 భవిత కేంద్రాల్లో 60 మంది విద్యార్థులు ఉన్నారని డీఈఓ చెప్పిన సమాచారం మేరకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని ఎంపీ అడిగిన ప్రశ్నలకు డీఈఓ సమగ్ర సమాచారం చెప్పడంలో డీఈఓ కన్ఫ్యూజ్ అవుతున్నారు, ఈ సారి సమగ్ర సమాచారంతో రావాలని, సమగ్ర సమాచారం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కెజిబివి పాఠశాలల్లో స్వీయ రక్షణ, యోగా, ఆరోగ్య పరీక్షలు, రక్త హీనత ఉన్నవాళ్లను గుర్తించి వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటిస్తున్నారా, ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలిపారు. మైనింగ్ ఇక్కడ జరుగుతుంది, సీఎస్ఆర్ నిధులు ఇతర ప్రాంతాలకు ఇస్తున్నారు, ఎందుకు అలా జరుగుతుంది, మీకు ఎలాంటి పవర్స్ ఉండవా అంటూ మైనింగ్ అధికారిని. ప్రశ్నించారు. సింగరేణి, జెన్కో సీఎస్ఆర్ నిధులు ఇవ్వకపోతే ఎలా? ఇది సులభంగా వదిలే విషయం కాదని, పిర్యాదు చేస్తే ఎలా వుంటదో చెప్పండి! అని అన్నారు. ఎంపీ రైల్వే లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, బొగ్గు రవాణా వల్ల రహదారులు పాడవుతున్నాయని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు.

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... సింగరేణి సిఎస్ఆర్ నిధులు ప్రాథమిక పనులకు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం ఇవ్వాలని స్పష్టం చేశారు. చట్టం 10 కి.మీ పరిధిలో ప్రాధాన్యత ఇవ్వాలని, తదుపరి 20 కి.మీ ఇవ్వాలని ఉందని విద్యా, వైద్య, అభివృద్ధికి ఇవ్వడం లేదని, ఇంట్లో ఆస్తిలా లెక్కపెడుతున్నారని ప్రజలు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నా ఖర్చు పెట్టె పరిస్థితి ఎందుకు లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. మా నిధులు మాకు ఇస్తలేరని ఇక్కడ కాకుండా వేరే ప్రాంతాలకు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. పనులు చేసిన వాళ్లు మా ఇంటికి వస్తున్నారని, ఆన్లైన్ చేయాలని, రాజుల సొమ్ము రాళ్ళ పాలని ఎందుకు ఎక్సెస్ ఇచ్చారని, పనులు అయిపోయాయి ప్రారంభం కాని పనుల వివరాలు తనకు తెలియచేయాలని పీఆర్ ఈఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు నిధులు ఇస్తున్నాయని ఎందుకు, కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు మధ్యలో విద్యుత్తు పోల్స్ ఉన్నాయని ప్రజలు ప్రమాదాలతో మరణి స్తున్నారని ఈ సమస్య ఉన్నదా లేదా అంటూ పీఆర్ ఇంజనీర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎంఎఫ్టీ పక్కదారి పట్టించొద్దు, పక్క దారి పడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కెజిబివిల్లో చాలా సమస్యలు ఉన్నాయని, డీఈఓ గా ఏవైనా సమస్యలు నా దృష్టికి తెచ్చారా, పేపరు పెడితే సరిపోదని నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అర్బన్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించాలని స్పష్టం చేశారు. పొలాల్లో ఇసుక మేటలు తీసేందుకు అనుమతులు ఇవ్వాలని, తీస్తే రైతులు పంటలు పండించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

# కవిత కంటే షర్మిల బెటర్

**హైదరాబాద్ పెన్ పవర్:**రాజకీయాలో రాణించాలంటే ఫాదర్ అయినా ఉండాలి, లేదా గాడ్ ఫాదర్ అయినా ఉండాలి. అలా కాకుండా బలమైన నీడ నుంచి బయటపడి తనకంటూ సొంత ముద్ర కోసం ప్రయత్నించే వారికి తీరం సదూరం. అయినా అది అలుపెరగని భారం. ఇదంతా ఎందుకంటే ఆ ఇద్దరు మహిళా నాయకురాళ్ళు తెలుగు నాట రెండు అతి పెద్ద రాజకీయ కుటుంబాలకు చెందిన ఆడపడుచులు గురించే. ఈ ఇద్దరూ రాజకీయ ప్రవేశం కూడా కేరాఫ్ ఫాదర్ గానే సాగింది. అయితే ఇపుడు ఈ ఇద్దరూ ఆ నీడను వీడి బయటకు వచ్చారు. ఇప్పుడు ఆ ఇద్దరి రాజకీయ జీవితం గురించే తెలుగు నాట చర్చ. వారే ఒకరు వైఎస్ షర్మిల అయితే రెండవ వారు కల్వకుంట్ల కవిత.





**కూతుళ్ల రాజకీయం :**

తెలుగు నాట చూస్తే షర్మిల కవిత కనిపిస్తారు, దేశంలో చూస్తే బీహార్ లో లాలూ కూతురు ఉన్నారు. ఇలా చాలా మంది ఆడబిడ్డలు రాజకీయంగా తపన పడుతున్నారు. అయితే ప్రాబ్లం ఏంటి అంటే వీరంతా ఒక రకమైన భ్రమలలో ఉన్నారని అంటున్నారు. కొడుకుల కంటే తాము ఎంతో పవర్ ఫుల్ అని కూడా వీరు భావిస్తూ ఉంటారు. తామే రాజకీయంగా విరగదీస్తామని నమ్మకం కూడా పెట్టుకుంటున్నారు.

**అన్నల ఓటమి వెనక :**

ఇక ఏపీలో జగన్ కి భారీ ఓటమి ప్రాప్తించడానికి, తెలంగాణాలో బీఆర్ ఎస్ ఓటమికే చెల్లెల్ళు పనికి వస్తున్నారు తప్ప వాళ్ళకు సొంతంగా అంత సీన్ అయితే లేదని రాజకీయ విశ్లేషకుల భావన. ఇక చూసుకుంటే తెలుగునాట షర్మిల కానీ కవిత కానీ అన్నల మీదనే కోపంతో తాము ఉన్న చోటు నుంచి దూరం జరిగారు. తామే గ్రేట్ అన్న భావనలో సొంత రాజకీయం కొత్త పార్టీ అంటూ దూకుడు చేస్తున్నారు.

**వైఎస్సార్ బతికి ఉన్నపుడు :**

ఇక తెలుగు రాష్ట్రాలలో చూసుకుంటే కవిత షర్మిల ఈ ఇద్దరు చెల్లెమ్మల మధ్యన కూడా పోలికలు తేడాలు చూస్తున్నారు విశ్లేషకులు. ఈ నేపథ్యంలో కవిత కంటే షర్మిల చాలా బెటర్ అన్న మాట కూడా వినిపిస్తోంది. ఎందుకు అంటే వైఎస్సార్ బతికి ఉన్నపుడు కుటుంబంలో పెద్దగా విభేదాలు లేవు. వైఎస్సార్ బాగా విలువ ఇచ్చారు. జగన్ సైతం బాగా షర్మిలను చూసుకున్నారు అని చెబుతారు. ఇక వైఎస్సార్ మరణించిన తరువాత అన్నా చెల్లెళ్ళ మధ్య డబ్బుల పంచాయతీ వచ్చి తెలంగాణలో షర్మిల పార్టీ పెట్టారు, మళ్ళీ ఏపీకి వచ్చి పీసీసీ చీఫ్ గా పదవి అందుకుని తన సొంత రాజకీయం స్టార్ట్ చేశారు. అయితే వైఎస్సార్ జీవించి ఉన్నపుడు మాత్రం ఎలాంటి విభేదాలు అయితే ఆ కుటుంబంలో లేవనే గుర్తు చేస్తున్నారు.

**కవిత కేసుల వల్ల :**

ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న కవిత లిక్కర్ కేసు లో ఇరుక్కున్నది కాబట్టి బీఆర్ఎస్ వీక్ అయింది అనేది రాజకీయ విశ్లేషకుల భావన. బీజేపీకి తలవొగ్గి కొంచెం స్లో అయింది బీఆర్ఎస్ అన్న మాట కూడా ఉంది. ఇక ఏపీలో షర్మిల రాజకీయం చూస్తే అసలు పూర్తిగా చచ్చిన కాంగ్రెస్ ని ఆమె బతికించలేకపోయింది. అలాగే కవిత పార్టీ సొంతంగా పెట్టినా కూడా కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలవలేదు అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఆమె ఇస్తున్న ప్రకటనలు అన్నీ సోషల్ మీడియాలో బాగానే కనిపిస్తాయి, ఎందుకంటే సోషల్ మీడియాకు యూట్యూబ్ కి కంటెంట్ ఎపుడూ కావాలి కాబట్టి అని అంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎలక్ట్రానిక్ మీడియా కానీ ఇతర మీడియా వెర్షన్స్ కానీ కంటెంట్ తోనే లాగించేస్తున్నాయి. కాబట్టి అందులో తమ పేరు వచ్చిందని తమకు ఎంతో ఫాలోయింగ్ ఉందని భావిస్తే పొరపాటు అని అంటున్నారు.

**ఎంపీగా ఓటమి :**

ఇక కవిత సంగతి చూస్తే ఎంతో ఓటు బ్యాంక్ ఫుల్ క్యాడర్ ఉండి కూడా బీఆర్ ఎస్ 2018లో మంచి ఊపులో ఉన్నపుడు నిజామాబాద్ నుంచి సిట్టింగ్ సీటు నుంచి రెండోసారి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు అని గుర్తు చేస్తున్నారు. ఆ దెబ్బకే ఆమె 2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకుండా గమ్మున్న కూర్చున్నారు అన్న చర్చ కూడా ఉంది. ఏది ఏమైనా అదేదో సినిమాలో డైలాగ్ మాదిరిగా కొన్ని రాజకీయ పార్టీలకు బయట శతృవుల కంటే కూడా ఇంట్లో వారే వైరం పెట్టుకుని దెబ్బ తీస్తున్నారు అని అంటున్నారు. కవిత అయినా షర్మిల అయినా మరో పార్టీకి చెందిన వారు అయినా సొంతంగా రాజకీయాల్లో నిలబడాలి అంటే దానికి చేయాల్సిన కృషి వేరేగా ఉంటుంది. పాలిటిక్స్ లో లక్ష్యాలు పెట్టుకుని వెళ్ళాలి. కానీ తమకు ఏదో అన్యాయం జరిగిందని జనంలోకి వచ్చి పార్టీలు పెట్టి వారు సింపతీ చూపిస్తారు అనుకుంటే ఏ మాత్రం వర్కౌట్ కానే కాదు అని అంటున్నారు దానికి తెలుగు నాట తాజా ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని అంటున్నారు.

## గరీబి హటావో-దేశ్ బచావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం కృషిచేసిన గొప్ప ప్రధాని ఇందిరాగాంధీ



**హైదరాబాద్ పెన్ పవర్:** పాములపాడు శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి విద్యార్థులు, పాఠకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గరీబీ హటావో-దేశ్ బచావో నినాదంతో పేదరికం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆమె భారతదేశ జాతీయ కాంగ్రెస్ తొలి మహిళ అధ్యక్షురాలుగా పనిచేయడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీల అసమానతలు తగ్గించడానికి, అంటరానితనంను రూపుమాపడానికి చాలా కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. మనమందరం కూడా ఆమె అడుగుజాడల్లో నడచి, ఆమె ఆశయ సాధన కోసం నడుం బిగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మరియు పాఠకులు వీరన్న, పరమేష్, నాగిరెడ్డి పాల్గొనడం జరిగింది.

## గ్రామాలు కంటికి పచ్చదనంగా కనిపించాలి!



**హైదరాబాద్ పెన్ పవర్:**మండలంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో, పచ్చదనం పరిశు భ్రత కార్యక్రమంపై, మండలంలోని వివిధ గ్రామాలలో గల సర్పంచులకు, ఉప సర్పంచులకు, %దీష్ట్రుస్త్రుఝుఅ% అభివృద్ధి అధికారులకు, ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో రానేమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో రాణమ్మ మాట్లాడుతూ ఉప సర్పంచ్లు సర్పంచులు పంచాయతీ అభివృద్ధి అధికారులు సమన్వయంతో గ్రామ ప్రజలకు తడి చెత్త పై పొడి చెత్త పై అవగాహన కల్పించి వారి గృహాల వద్దనే తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసే విధంగా అవగాహన కల్పించాలని అంతేకాకుండా గ్రామాన్ని పచ్చదనంగా పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, గ్రామం చూడడానికి కంటికి పచ్చదనంగా కనిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రానేమ్మ,ఏవో శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ జయప్రకాష్, పంచాయితీ అభివృద్ధి అధికారులు, ఉప సర్పంచ్లు సర్పంచులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి:

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్: పెన్ పవర్:**తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయా లని, వయోవృద్ధులకు త్వరితగతిన న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. అక్టోబర్ 1న ఎన్నికల షెడ్యూల్ కారణంగా ప్రస్తుతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వృద్ధుల సామాజిక భద్రతకు సంబంధించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం ద్వారా వయోవృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అన్నారు.

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది వయోవృద్ధుల సమస్యలకు సంబంధించి 200 కు పైగా ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. వారి సామాజిక భద్రతకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేసిన పలువురిని జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 2026 మార్చి నాటికి మావోయిస్టులు అంతం..

**హైదరాబాద్ పెన్ పవర్:** దళిత, గిరిజన, ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని రెచ్చగొట్టి నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లే వారి చావులకు కూడా బాధ్యత వహించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అమాయక నక్సలైట్లు అడవుల్లో ప్రాణాలు కోల్పోతుంటే, మరోవైపు ఈ అర్బన్ నక్సలైట్లు మాత్రం ఆస్తులు కూడగట్టుకుని, ప్రభుత్వ నామినేటెడ్, కమిషన్ పదవుల్లో కొనసాగుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే తమ సిద్ధాంతమని పదేపదే చెప్పుకునే అర్బన్ నక్సలైట్లు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు పదవుల్లో కొనసాగుతున్నారని సూటిగా ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు ఆపై స్థాయి నాయకుల సమావేశంలో పాల్గొనేందుకు హుజురాబాద్ విచ్చేసిన సందర్భంగా నక్సలిజం, అర్బన్ నక్సలైట్లపై తీవ్రంగా స్పందించారు. మావోయిజంపై బీజేపీ వైఖరిని స్పష్టం చేస్తూ, అధికారంలో ఉన్నా లేకున్నా మావోయిజానికి బీజేపీ వ్యతిరేకమని, తుపాకీ ద్వారా రాజ్యాధికారం అసాధ్యం. ప్రజలు దాన్ని హర్షించబోరని తాము మొదటి నుంచీ చెబుతూ వస్తున్నామని, నేడు అదే నిజమైందని అన్నారు. మావోయిస్టుల పేరుతో అమాయకులను బలి తీసుకున్నారని, అమాయక పిల్లలను రెచ్చగొట్టి వారి ప్రాణాలను బలిగొనడానికి ప్రధాన కారణం అర్బన్ నక్సల్స్ మాత్రమేనని ఆయన నొక్కి చెప్పారు. ఈరోజు చనిపోయిన కుటుంబాలకు ఈ అర్బన్ నక్సల్స్ ఏం జవాబు చెబుతారని ప్రశ్నించారు. పిల్లలు చనిపోతే తల్లిదండ్రుల గుండె ఎంతగా శోకిస్తుందో, భర్త చనిపోతే భార్య, భార్య చనిపోతే భర్త ఎంత దు:ఖానికి గురవుతారో ఈ అర్బన్ నక్సల్స్‌కు తెలియదా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తాను అర్బన్ నక్సలైట్ల విషయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉంటానని బండి సంజయ్ పునరుద్ఘాటించారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా రెచ్చగొడుతున్న అర్బన్ నక్సల్స్ అమాయక మావోయిస్టుల చావుకు మీరే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. పౌర హక్కుల సంఘం నాయకులతో సహా ఈ అర్బన్ నక్సల్స్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పాలకులు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే, ప్రజలకు నష్టం జరిగితే ఉద్యమాలు చేయాలనేది మీ సిద్ధాంతం అయినప్పుడు, అట్లాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో, కమిషన్ పోస్టుల్లో ఎలా భాగస్వాములయ్యారని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500లు ఇస్తామన్న హామీ, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ హామీ, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన అనేక హామీలు ఇచ్చారా అని నిలదీశారు. అందుకే అర్బన్ నక్సల్స్ పైరవీలు చేస్తూ, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆస్తులు కూడగట్టుకుంటున్నారని తాను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ భారతదేశాన్ని ఆర్థిక ప్రగతిలో 4వ స్థానానికి చేర్చిందని, విదేశాధి నేతలే మోదీకి సాష్టాంగ పడుతుంటే ఈ అర్బన్ నక్సల్స్‌కు కన్పించదా అని ప్రశ్నించారు. అడవుల్లోని అన్నలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, అర్బన్ నక్సల్స్ మిమ్ముల్ని రెచ్చగొడుతున్నారని,

వాళ్లు ఆస్తులు కూడగడుతూ పదవులు అనుభవిస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఒక్క మాట ఇస్తే తప్పరని, వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు. దయచేసి నక్సలైట్లంతా లొంగిపోవాలని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సాయం అందిస్తామని, వారు సంతోషంగా జీవించవచ్చని హామీ ఇచ్చారు. నక్సలిజాన్ని ఎవరు సమర్థించినా వాళ్లు కూడా నేరస్తులేనని, మావోయిస్టులే తుపాకులు వదిలి జన జీవన ప్రవంతిలో కలుస్తుంటే, అందుకు భిన్నంగా అర్బన్ నక్సల్స్ తుపాకులు పట్టండి, మావోయిస్టుల్లో చేరండి అంటే ఊరుకుంటామా, అది సమర్థనీయమా అని ప్రశ్నించి, వారి విజ్ఞతకే ఆ నిర్ణయాన్ని వదిలేస్తున్నానని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.